**SET-2**

**X 01T & 02T**

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2021)

## ప్రథమభాష - తెలుగు

## పేపర్ - 1 & 2

| తరగతి: 10 | (గరిష్ఠ మార్కులు: 100 ) | సమయం: 3.15 ని॥ |
|---|---|---|

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3గం॥ సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే (బుక్‌లెట్)రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

---

### విభాగము-I

**I. అవగాహన - ప్రతిస్పందన - (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి. 1×8=8 మా ॥**

"శివరాజంతట మేల్మిసుంగుఁదెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁబోలు నాయవనకాంతారత్నమున్ భక్తిగౌ
రవముల్ వా అఁగఁ జూచి పల్కె "వనితార్నంబులీభవ్యహైం
దవభూ జంగమ పుణ్యదేవతలు, మాతా! తప్పు సైరింపుమీ"

(లేదా)

వేద పురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠశిఖాధిరూఢ య
య్యాదిమశక్తి, సంయమివరా! యిటు రమ్మని పిల్చెహస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాంభరణంబు ఘల్లుఘల్లనన్

**2. క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.**

**1×8=8 మా ॥**

నీరముతప్త లోహమున నిల్చి ..................................................
.......................................................................................
.......................................................................................
..............................................మధ్యమునుత్తము గొల్చువారికిన్

(లేదా)

**[ Turn Over**

తన చూపంబుధి మీఁద జాచి ............................................................

............................................................................

............................................................................

.................................................పయికిం గుప్పించి లంఘించుచోన్

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి. 8 మా ॥**

అ) రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు

ఆ) దశరథుని అభ్యర్థనను మన్నించి ఋష్యశృంగుడు పుత్రకామేష్టి అనే యాగాన్ని ప్రారంభించాడు.

ఇ) చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు

ఈ) దివ్యపాయసాన్ని తన భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయి లకు పంచాడు

**4. కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 8 మా ॥**

నిఘంటువులు భాషను అవగాహన చేసుకోవడంలో ఎంతో ఉపయోగపడుతాయి. అన్ని భాషలకు ఉన్నట్లే తెలుగు భాషకూ అనేక నిఘంటవులు ఉన్నాయి. తెలుగు నుండి తెలుగుకు అర్థం చెప్పేవి కొన్ని నిఘంటువులు కాగా మరికొన్ని ఇతర భాషలలో అర్థం చెప్పేవి. నిఘంటువులు మొదట పద్యరూపంలో ఉండేవి. సర్వలక్షణ శిరోమణి,చౌడప్ప సీసపద్య నిఘంటువు, ఆంధ్రభాషార్ణవము, ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రనామశేషము మొదలగునవి కలవు.

ఇప్పుడు విరివిగా ఉపయోగిస్తున్న 'శబ్దరత్నాకరము' ఆధునిక రూపంలో ఉండగా, ఎనిమిది భాగాలుగా విభజించబడిన 'సూర్యరాయాంధ్ర నిఘంటువు' చాలా పెద్దది. ఇక అత్యంత ఆధునిక మనదగిన అంతర్జాల నిఘంటువైన 'ఆంధ్రభారతి'. ఇందులో తెలుగుతోపాటు సంస్కృత పదములకు కూడా అర్థములు దొరుకుతాయి. విశేషమేమంటే ఇది అనేక నిఘంటువుల సంకలనం.

**ప్రశ్నలు**

1. భాషను అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడేవి ఏవి?
2. ఒక పద్యరూప నిఘంటువు పేరు తెలపండి?
3. ఎనిమిది భాగాలలో ఉన్న నిఘంటువు ఏది?
4. పైన చెప్పిన అంతర్జాల నిఘంటువు పేరు రాయండి?

## విభాగము–II

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3×4=12 మా ॥**

5. 'భిక్ష' పాఠ్యభాగ రచయిత శ్రీనాథుని గూర్చి మీ సొంత వాక్యాలలో తెలియపరచండి.

**[ Contd... 3rd**

6. మీకున్న 'గోరంతదీపాలు' 'కథ' ప్రక్రియకు చెందినది, కథ/కథానిక గూర్చి మీకు తెలిసినది రాయండి.

7. శ్రీరాముని పాత్రను గూర్చి రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.　　3×8 = 24మా॥**

8. మీ పాఠ్యభాగాన్ని అనుసరించి పల్లెటూర్లు ఏవిధంగా ప్రశాంత జీవనాన్ని ఇస్తాయో వివరించండి.

(లేదా)

చిత్రగ్రీవాన్ని గూర్చి మీ సొంత మాటలలో వర్ణించండి.

9. శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి కారణాలను వివరించండి

(లేదా)

శ్రీరామ సుగ్రీవుల మైత్రి గురించి రాయండి.

10. కోవిడ్-19 విపత్తులో దూరదర్శన్, ఇంటర్నెట్, యూట్యూబ్ ఛానెల్స్, సెల్‌ఫోన్ ఆప్‌లలో ఆన్‌లైన్ విద్యను ఏవిధంగా సద్వినియోగపరచుకున్నావో' మీ మిత్రునికి లేఖ ద్వారా తెలియజేయండి.

(లేదా)

'అంటువ్యాధులు అపార నష్టాన్ని కలుగజేస్తాయి' అని 'కరపత్రాన్ని తయారుచేయండి.

## విభాగము-III

## III. భాషాంశాలు: (32 మార్కులు)

11. 'నీ కరుణాకటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము' పై వాక్యంలో గల శబ్దాలంకారాన్ని గుర్తించండి.　　2 మా॥

12. 'ఆయేమి యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా' పై పద్యపాదం ఏ పద్యమో గణవిభజన ద్వారా తెలియపరచండి.　　2 మా॥

13. కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.

అ) మహాత్మాగాంధీ <u>'ఘనత'</u> వహించిన నాయకుడు　　1 మా॥

గీత గీసిన పదానికి అర్థాన్ని తెల్పండి

ఆ) శివాజీ <u>నేత్రములు</u> ఎఱ్ఱబడినవి　　1 మా॥

గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి

1) కన్నులు　2. చేతులు　3. కరములు　4. పాదములు

14. అ) భారతీయ <u>మగువ</u> తెగువ కలిగినది　　1 మా॥

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి)

**[ Turn Over**

ఆ) 'పారాశర్యుడు' వేదములను విభజించాడు 1 మా॥

గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి.

1. వేదవ్యాసుడు,వశిష్టుడు 2. విశ్వామిత్రుడు,వేదవ్యాసుడు

3. వేదవ్యాసుడు, శ్రీకృష్ణద్వైపాయనుడు 4. వేదవ్యాసుడు, వాల్మీకి

15. అ) అమ్మా! నీ ఆజ్ఞ ను పాటిస్తాను 1 మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి

ఆ) శ్రీరామునికి మంచి గుణములు మాత్రమే కలవు 1 మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి)

1. గణములు 2. గొనములు

3. గుణగణము 4. గిరులు

16. అ) మన పెద్దల పున్నెము మనకు రక్ష 1 మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.

ఆ) నేను కాశీనగరమునకు చేసిన జాతర ఎంతో ఆనందాన్ని కలిగించినది 1 మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి.

అ) యతర ఆ) యాత్ర ఇ) జైత్ర ఈ) యాతర

17. అ) నా భారతదేశం మహనీయుల పుణ్యావాసము 1 మా॥

గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.

18. 'ఆహా+ఆహా' సంధి పదాలను కలిపి రాయండి. 1 మా॥

19. విదేశీయులు 'మదోన్మాదము' తో రెచ్చిపోతున్నారు 1 మా॥

గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి.

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) గుణ సంధి

ఇ) ఉకార సంధి ఈ) ఇకార సంధి

20. కుమారస్వామి తల్లిదండ్రులు పార్వతీపరమేశ్వరులు 1 మా॥

గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని రాయండి.

21. ఒక రుపాయికి పదహారు అణాలు వస్తాయి 1మా॥

గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.

22. కింది పదాలలో నఞ్ తత్పురుష సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1మా॥

అ) కూటాగ్రము ఆ) పంచముఖములు

ఇ) అధర్మము ఈ) ఆంధ్రదేశము

23. తుఫాను వలన రైతుల ఆశలు నీరుగారిపోయాయి 2 మా॥

ఈ వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి.

24. "సుగ్రీవాజ్ఞ" ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి 2 మా॥

25. "ఉన్నదంతా ఊడ్చుకుపోవడం" ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2 మా॥

26. 'వివేకహీనుడైన ప్రభువును సేవించుట కంటె వనవాసముత్తమము' 1 మా॥

(ఈ వాక్యానికి సరియైన ఆధునిక భాషా పరివర్తనము గుర్తించి రాయండి)

అ) బుద్ధి లేని రాజు సేవకంటె వనవాసం మంచిది.

ఆ) బుద్ధిలేని రాజును సేవించడం, వనవాసం మంచివి.

ఇ) బుద్ధిలేని రాజు సేవ మంచిది, వనవాసం ఉత్తది

ఈ) బుద్ధిలేని రాజుసేవ వనవాసం కంటె గొప్పది

27. విద్యార్థులు నియమాలు పాటించారు 1 మా॥

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)

28. కింది పదాలలో వ్యతిరేకార్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి. 1 మా॥

అ) పరుగెత్తి ఆ) పరుగెత్తక ఇ) పరుగెత్తుతూ ఈ) పరుగెత్తితే

29. వ్యాసుడు భారతాన్ని రాసాడు 1 మా॥

ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.

30. రాముడు శివధనస్సు విరిచాడు 1 మా॥

(ఈ వాక్యం కర్మణి వాక్యంగా మార్చినపుడు ఇలా ఉంటుంది)

రామునిచే శివధనస్సు ..................... (ఖాళీని పూరించండి.)

31. "మీరు ఎప్పుడు వస్తారు" ఇది ఏరకమైన వాక్యమో రాయండి. 1 మా॥

32. "నీవు చదివితే పరీక్ష ఉత్తీర్ణుడవుతావు" ఇది ఏరకమైన వాక్యమో రాయండి. 1 మా॥

33. "నీకు మంచి ఆరోగ్యం కలుగుగాక' 1 మా॥

ఇది ఏరకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.

అ) అనుమత్యర్థకం ఆ) ఆశీరర్థకం ఇ) చేదర్థకం ఈ) ఆశ్చర్యార్థకం